క్లుప్తంగా

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం(శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్లు పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖంమీద మచ్చలు, చర్మంపై టి.బి.మచ్చలు, కుష్టు, తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణభేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

శ్రీరంగనాథస్వామి నూలుపూజ పవిత్రోత్సవాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో స్వామివారి నూలుపూజ పవిత్రోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది వినాయక చవితి మరుసటి రోజు నుండి 9 రోజుల పాటు శ్రీరంగనాథుని ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. మొదటి రోజు శ్రీరంగనాథుడు వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ సుదీకర్‌రెడ్డి, ఈఓ రమణల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్‌శర్మ శ్రీరంగనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

దేవుడి భూమిని కాపాడండి

వేంపల్లి : స్థానిక వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్ -1లో ఉన్న 123.33 సెంట్ల భూమిని కబ్జా దారుల నుంచి కాపాడాలని దేవస్థాన పాలకమండలి మాజీ సభ్యులు పీవీ రమణ, గాలి హరిప్రసాద్‌లు కోరారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఉన్న తహసీల్దార్ హరినాథరెడ్డిని వారు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవుడి భూమిని కొంతమంది కూటమి నాయకుల పేర్లు చెప్పుకుని కబ్జాకు పాల్పడటంతో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే తహసీల్దార్ సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వ భూములు కానీ, దేవుడి భూములు ఎలాంటి అక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించండి

వేముల : చామంతి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏఓ ఓబులేసు సూచించారు. మండలంలోని అమ్మయ్యగారిపల్లెలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చామంతికి తెగుళ్లు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చామంతి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై రైతులకు వివరించారు. చామంతికి తిటిప్స్, పేను బంక ఆశిస్తే అసిటామిప్రైడ్ 0.3మి.లీటరు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మచ్చ తెగులుకు మాంకోజెబ్ ఎం-45 2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లను పర్యవేక్షించాలి

కమలాపురం : మీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్ వైజర్లతో ఆమె రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు మీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లను పర్యవేక్షించాలన్నారు. చిన్నారులు, గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న సేవల పట్ల ఆరా తీయాలన్నారు. సమయ పాలన పాటించి చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యా దానం గొప్పది

కమలాపురం : దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కెజియా తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో వలంటీర్లు, వీఓఏలు, సీసీలకు అక్షర ఆంధ్ర (ఉల్లాస్) కార్యక్రమంపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేద మహిళలకు విద్య నేర్పించడం దేవుడు మీకు ఇచ్చిన వరం అన్నారు. ప్రతి ఫలం ఆశించకుండా మీ తోటి మహిళలకు అక్షరాలు నేర్పించడం అభినందనీయం అన్నారు. వెలుగు ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో 15 నుంచి 55 సంవత్సరాల్లోపు ఉన్న 2636 మంది పేద మహిళలకు ఈ ఏడాది విద్య నేర్పించాలనే లక్ష్యం ప్రభుత్వం విధించిందన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

- వాడవాడలా కొలువుదీరిన గణనాథులు
- భక్తులకు అన్నదాన కార్యక్రమాలు


నల్లపురెడ్డిపల్లెలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు


కమలాపురంలో వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనంకు తరలిస్తున్న నిర్వాహకులు

పులివెందుల/టౌన్ : పట్టణంలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిశాల వీధి, గుంతబజార్ వీధి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పులివెందుల రూరల్ : నల్లపురెడ్డిపల్లె జగనన్న కాలనీలో చిన్న పిల్లలు సుమారు 300 అరిటాకులతో వినాయక మండపం ఏర్పాటు చేశారు. మండలంలోని కొత్తపల్లె, కనంపల్లె, రాగిమానుపల్లె, తుమ్మలపల్లె, ఎర్రబల్లె, అచ్చివెల్లి గ్రామాల్లో వినాయక చవితి పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలోని క్రాస్‌రోడ్డు, గ్రామచావడి, శిలా వీధి, బ్రాహ్మణ వీధి, పక్కీరు వాడ, కృష్ణానగర్, పాత కచ్చేరి వీధులతో పాటు మండలంలోని కె.అప్పాయపల్లె, చదిపిరాళ్ల, పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, సి.రాజుపాళెం, నల్లింగాయపల్లె, పందిళ్లపల్లె, కోగటం, సంబటూరు, గంగవరం, దేవరాజుపల్లె తదితర గ్రామాల్లో వివిధ ఆకారాల తో గణనాథులు కొలువు దీరారు. క్రిష్టానగర్, రామ్‌నగర్ పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేషుని విగ్రహాలను గురువారం నిమజ్జనం నిర్వహించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండల వ్యాప్తంగా సుమారు 200కి పైగా వినాయకుని ప్రతిమలను ఏర్పాటు చేశారు. భక్తి పాటలు, కోలాటాలు, ఉట్టి కొట్టుడు పోటీలతో సందడి నెలకొంది. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నందిపల్లె గ్రామం వద్ద ఉన్న చెరువులోనూ, జీఎస్‌ఎస్ఎస్ కాలువల్లో నిమజ్జనం చేయనున్నారు. అలాగే ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని క్యాంపస్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణపతిని ఏర్పాటు చేసి గణపతి హోమం నిర్వహించారు. డైరెక్టర్ ఏఎస్ఎస్ కుమారస్వామి గుప్తాతోపాటు అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు.

సింహాద్రిపురంలో

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మండపాల వద్ద నిర్వాహకులు వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. అన్నదాన కార్యక్రమాలు


పులివెందుల : బలిజ సంఘం వీధిలో శ్రీకృష్ణుడి అలంకారంలో కొలువుతీరిన గణనాథుడు

నిర్వహించారు. ఎస్ఐ రవికుమార్ పటిష్ట చర్యలు తీసుకున్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలను అలకంకరణ చేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 85 వినాయకుని ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆటల పోటీలు, డ్యాన్స్ పోటీలు ఏర్పాటు చేయగా పోటీల్లో చిన్నారులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగాలపల్లెలో లడ్డూను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథ్‌రెడ్డి రూ.1.8 లక్షలకు దక్కించుకొన్నారు. సంగాలపల్లె, యరమలపల్లె, గోనుమాకులపల్లెల్లో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

తొండూరులో..

తొండూరు : ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం, చెక్కభజన, తాళాల భజన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దిగువలింగాల, ఎగువలింగాల గ్రామాల్లోని వినాయకుని మండపాల వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుడు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పోలీస్ బందోబస్తు మధ్య వినాయకుని నిమజ్జనం నిర్వహించారు.

వేములలో..

వేముల : మండల వ్యాప్తంగా వినాయక ప్రతిమను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం, చెక్కభజనలు అందరిని అలరించాయి.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండల వ్యాప్తంగా 150 పైగా విగ్రహాలను ఉత్సవ కమిటీ వారు తమ తమ ప్రాంతాలలో ఏర్పాటు చేసుకున్నారు. సాంస్కృతిక, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలో వెలసిన విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఆయనకు ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని పలు గ్రామాలల్లో గణనాథునికి ఘనంగా పూజలు చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు.

చెన్నూరులో..

వల్లూరు(చెన్నూరు) : మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. 7, 8, 9, 10 వార్డులో, శివాలయం వీధిలో వైఎస్ఆర్‌సీపీ కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుమ్మల్ల సాయికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

వల్లూరులో..


వల్లూరు : మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను బుదవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్దపుత్త, వెంకటాపురం వీవర్స్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద యువకులచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. విజేతలకు కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. పలు గ్రామాల్లో టెంకాయ విసురు పోటీలతో బాటు పలు పోటీలను నిర్వహించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : పట్టణం, గ్రామాల్లో గణనాథేడికి భక్తులు పూజలు నిర్వహించారు. మండల పరిధిలో 186 విగ్రహలు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ పి. నరేష్‌బాబు తెలిపారు.

ఎర్రగుంట్లలో..

జమ్మలమడుగు : ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో 180 విగ్రహాలు కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 36 విగ్రహాలు మొత్తం 216 విగ్రహాల ప్రతిష్ఠకు పోలీస్‌శాఖ అనుమతులిచ్చింది. నడివురులో విగ్రహం, మహేశ్వనర్ కాలనీలో, ఆర్టీపీపీ గేటు వద్ద విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


పులివెందులలో గాడిచర్లవారి వీధిలో కొలువుతీరిన వరసిద్ధి వినాయకుడు


లింగాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పెద్దపుత్తలో బండను లాగుతున్న యువకులు


వీరపునాయునిపల్లె రూ.1.8లక్షలకు లడ్డూను దక్కించుకొన్న మండల కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

కమలాపురం : ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జేడీఏ చంద్ర నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 291 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే ఎరువులు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలన్నారు.నానో యూరియా కూడా అందుబాటులో ఉందని, పంటకు పై పాటుగా పురుగు మందులతో కలిపి నానో యూరియా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ ఎస్‌కే రోషన్, ఏడీఏ నరసింహారెడ్డి, ఏఓ సరస్వతి పాల్గొన్నారు. అనంతరం చదిపిరాళ్ల, రామ చంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జేడీఏ పాల్గొని రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు.

వేంపల్లె : మండలంలో ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. గురువారం వ్యవసాయ, విజిలెన్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. శ్రీకాంత్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో సుమారు రూ.2.34 లక్షల విలువ చేసే వివిధ రకాల ఎరువులకు సంబంధించి రికార్డు అప్‌డేట్ లేనందున వీటి అమ్మకాలను తాత్కాలిక నిలుపుదల చేశారు.

సింహాద్రిపురం : స్థానికంగా ఉన్న ఎరువుల దుకాణాన్ని గురువారం ముద్దనూరు ఏడీఏ కె.రామ్మోహన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధిక రేట్లకు విక్రయించినా, యూరియతోపాటు వేరే మందులు జత పరిచి అమ్మినా, యూరియ నిల్వ ఉండి రైతులకు లేదని చెప్పినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా యూరియా అవసరమైతే సంబంధిత రైతు భరోసా కేంద్రంలో తెలియజేస్తే వారు యూరియా స్టాకు వివరాలను తెప్పిస్తారన్నారు.

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్ : ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి బాబాఫకృద్దీన్ ఖైదీలకు సూచించారు. గురువారం పట్టణంలోని స్థానిక సబ్ జైలును ఆయన తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం లీగల్ ఎయిడ్‌క్లినిక్ ప్రాధాన్యత, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం , ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం జైలు పరిసరాలను, టాయిలెట్లను, వంట గదిని, తగిన సూచనలను సలహాలను ఇచ్చారు.


మాట్లాడుతున్న సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి

కార్యక్రమంలో పులివెందుల సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటరీ, ఖైదీలు పాల్గొన్నారు.

వాడ వాడలా సేవా కార్యక్రమాలు

- జన్మదిన కేక్‌ను కట్ చేసిన వైఎస్ మనోహర్‌రెడ్డి
- నిరుపేదలకు, మహిళలకు వృద్ధులకు,
- కార్మికులకు బట్టలు, దుప్పట్ల పంపిణీ


పులివెందులలో భారీ కేక్ కట్ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలను బుధవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం, భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయాల్లో కేక్‌లను మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు కట్ చేసి అక్కడ ఉన్న వారికి పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్, ఎంపీ అభిమాని పార్నపల్లి కిశోర్ ఆధ్వర్యంలో వారు 130 మంది పారిశుధ్య కార్మికులకు, పేద మహిళలకు, వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. నగరిగుట్టలోని నిరాశ్రయుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదానం, దుప్పట్లను వైఎస్ మనోహర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బ్రాహ్మణపల్లె రోడ్డులోని వినాయక మండపం వద్ద కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో కేక్‌ను ఏర్పాటు చేశారు. మారుతి హాలు రోడ్డులో రాయల్ కాపు రాష్ట్ర అధ్యక్షుడు సోపాల వీరా, జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్‌ల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. స్థానిక వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో పుల్లయ్య ఆధ్వర్యంలో కేక్‌ను మాజీ వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్‌రెడ్డి, క్రిష్ణంగారిపల్లె గ్రామ సర్పంచ్‌లు రమణారెడ్డిలు కట్ చేశారు. వార్డులలో కౌన్సిలర్లు వేడుకలను జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పా ల్గొన్నారు.

వేములలో..

వేముల : వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా వెంకటనారాయణ, మాజీ జెడ్పీటీసీ మరకా శివకృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మాండి మాపీరా, ఆంజనేయులు, చలపతి, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణయ్య, వెంకటశివారెడ్డి, మున్నీర్, మదార్‌వల్లి, గంగిరెడ్డి, పేరంగంగిరెడ్డి, నారాయణస్వామి, సర్పంచ్‌లు చెన్నారెడ్డి, అర్జున్, శివశంకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, నాగప్ప, గంగాధర, జరిమ్యా తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలో బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దీనబంధు మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇరికిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబకపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామప్రజల సహాయ సహకారాలతో ఎల్వీ ప్రసాద్ నేత్రాలయ వైద్యుల సహాయ సహకారాలతో కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేంద్రనాథ్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, నాగశేషులరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలోని ఏసుకరుణాలయంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బర్త్‌డే కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సిద్ధు, నరసింహారెడ్డి, గోపాల్‌కృష్ణ, రమన, సూర్యమునిరెడ్డి, ప్రతాప్, మునయ్య, శ్రీనివాసులు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరిచుకొని హార్టికల్చర్ మాజీ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, సీహెచ్‌సీ డాక్టర్, ఇతర నాయకులతో కలసి ప్రారంభించారు. ప్రసాద్‌రెడ్డి రక్తదానం చేసి పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. దీంతో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, మహమ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సుధా కొండారెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, గండి భాస్కర్, మునీంద్రారెడ్డి, దేవదానం, జెట్టి నగేష్, శ్రీరాం రమణ, సత్యంరెడ్డి, జిలానీ బాషా, మోనార్క్, సుబ్బన్న, దాసరి సురేష్, మైసూరారెడ్డి, హీరామియ్య, శివ కృష్ణారెడ్డి, రమణారెడ్డి, రామలక్ష్మీరెడ్డి, విజయేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ షేక్ ఇస్మాయిల్ స్థానిక దర్గా-ఏ-గఫారియాలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.


వేములలో కేకను కట్ చేస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు


సింహాద్రిపురంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి కట్ చేశారు. గండి రోడ్డులోని మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో యూత్ కొండయ్య, ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. రాజీవ్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో కమతం రాజా, ప్రసాద్, గణేష్‌ల ఆధ్వర్యంలో అనాథ వద్దులకు అన్నదానం చేశారు. పాములూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు బయమ్మ, లక్ష్మీపావని, మధు ప్రభాకర్‌రెడ్డి, రామగంగిరెడ్డిలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు మునీర్‌బాషా, రవిశంకర్‌గౌడ్, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్‌బాషా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : సింహాద్రిపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ బ్రహ్మానందరెడ్డి, అరవిందనాథరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, ముల్లా బిలాల్, సుదర్శన్‌రెడ్డి, మైనార్టీ తాలూకా అధ్యక్షుడు ముల్లా బషీర్, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, ఎంపీటీసీ ముల్లా జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, కృష్ణారెడ్డి, మధు, సురేష్, భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, గౌస్ మెహిద్దీన్, ఇంతియాజ్, ముబారక్, ముల్లా నయూం, అల్లా బకాష్, అశ్వర్థ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మున్సిపల్ విభాగ జిల్లా అధ్యక్షుడు వల్లంబాయి హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్థానిక కన్నెలూరులోని సొసైటి కాలనీలో కేక్ కట్ చేశారు. స్థానిక కాలనీలో అన్నదానం నిర్వహించారు. హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, నాయకులు ధన్నవాడ మహేశ్వరరెడ్డి, వేణు యాదవ్, కిరన్, యోబు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : నిడుజివ్వి గ్రామంలో జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ విభాగాపు రాష్ట్ర కార్యదర్శి మాడిశెట్టి శివ, ఎర్రగుంట్ల ఉప మండలాధ్యక్షుడు వెంకటమోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్‌ఆలీ, పార్టీ పట్టణా ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి జీ ఓబుళరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పులివెందులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప


లింగాలలో మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కమలాపురంలో రక్తదానం చేస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి


వేంపల్లెలో కేకన కట్ చేస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి


నిడుజివ్విలో కేకను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి